బాలరాజు మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



బాలరాజు పార్థివదేహంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30 : గంధం బాలరాజు మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం బాల రాజు మృతిచెందాడు. విషయాన్ని తెలు సుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి నివాళ లర్పించి కుటుంబ సభ్యులకు మనోధై ర్యాన్ని కల్పించి పార్టీ పరంగా ఆదుకుం టామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు బీఆర్ ఎస్ నాయకులు గంధం విజయ్‌కుమార్, తిరుపతయ్య,రా ము, మన్నెం ఉన్నారు.

విద్యార్థినికి అభినందన

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన మౌనికను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి తన స్వగృహంలో శాలువాతో సన్మానించి అభినందించారు. కేశంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాములు, లక్ష్మి కుమార్తె మౌనిక ఇంటర్ ఒకేషనల్ కోర్సులో 920మార్కులు సాధించి ప్రతి భ చాటారని, విద్యార్థులు కష్టంతో కా కుండా ఇష్టంతో చదివినప్పుడు మంచి ఫ లితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, మాణిక్యం, తిరుమల్, గౌడనాయక్, మహేశ్వర్‌రెడ్డి, రాము, అశోక్ ఉన్నారు.

సెలవులు ముగిసేలోగా పనులు పూర్తిచేయాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్



అధికారులతో మాట్లాడుతున్నకలె క్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 30 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను వేసవి సెలవులు ముగిసే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన నిర్మాణపు పను లపై సంబంధిత అధికారులతో మంగళ వారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల న్నింటిని గ్రౌండింగ్ చేసి మే 3వ తేదీ నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేప ట్టాలన్నారు. చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు వారాంతపు నివేదికలను తప్పని సరిగా అందజేయాలన్నారు. పాఠశాలల్లో అవ సరం మేరకు తరగతి గదులకు తాత్కా లిక మరమ్మతులు, మరుగుదొడ్లు, తాగు నీరు, విద్యుత్ లాంటి మౌలిక వసతుల కల్పన కోసం పనులను చేపట్టి మే చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, డీఆర్‌డీవో నర్సింగ రావు, డీఈవో ఇందిర పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● మంత్రి జూపల్లి కుమారుడు అరుణ్

చిన్నంబావి, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కుమారుడు జూపల్లి అరుణ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దదగడ, చిన్నదగడ, అమ్మాయిపల్లి , వెలగొండ, మియాపూర్, బెక్కెం, గూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మద్ద తుగా ప్రచార సమావేశాలు నిర్వహిం చారు. ఈ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ డిల్లీలో బీజేపీ పార్టీ అధికా రంలో ఉండి తెలంగాణ రాష్ట్రానికి చేసిం దేమి లేదని , దేవుళ్ల పేర్లు చెప్పి ఓట్లు దోచుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నా రని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వి ద్యాసాగర్‌రావు, జిల్లా మహిళా అధ్యక్ష రాలు శ్రీలతారెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, నాయకులు కురు మయ్య, యుగంధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆయిల్ పాం రైతులు అపోహలు వీడాలి

షాబాదలో ఆయిల్ పాం పంట క్షేత్రస్థాయి ప్రదర్శన

ఇటిక్యాల, ఏప్రిల్ 30: ఆయిల్ పాం పంటలను సాగుచేసిన రైతులు పంట సాగు దిగుబడులపై ఉన్న అపోహలు వీడాలని ఆయిల్‌ఫెడ్ కన్సల్టెంట్ రాజశేఖ ర్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలం లోని షాబాదాలో రైతు బాలకృష్ణారెడ్డి పొలంలో పంటసాగుపై మంగళవారం రైతులకు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహిం చారు. కార్యక్రమంలో మండలంలోని రైతులతోపాటు గద్వాల, మల్దకల్ రాజోలి మండలాల రైతులకు పంటసా గుపై ఉన్న అపోహలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రైతు బాలకృష్ణారెడ్డి సాధించిన దిగుబడిని రైతులకు స్వయంగా వివరించారు. అలాగే ఉద్యా నశాఖ అధికారి రాజశేఖర్ మాట్లా డుతూ.. పంటసాగులో సరైన యాజ మాన్య పద్ధతులు పాటించాలన్నారు. మూడున్నర ఎకరాల పొలంలో ఇప్పటివ రకు 12టన్నుల 350 కేజీల గెలుల వచ్చాయని రైతు తెలిపాడు. కార్యక్ర మంలో విజయవర్ధన్ ఆయిల్ మిల్ డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్, నాలుగు మండలాల రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమంటేనే రాక్షస పాలన

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
● పల్లె, పట్టణంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

వనపర్తి, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం అంటేనే రాక్షస పాలన, కరువులకు ప్రస్తానమని బీఆ ర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చెప్పినవే కాక, చెప్పని హామీలను అమలు చేసిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. చందాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు గట్టుయాదవ్ , అలాగే వనపర్తి పట్టణంలోని 7 వవార్డు పీర్లగుట్టలో పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ ఆధ్వ ర్యంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన పథకాలే నేటికీ కొనసాగుతున్నాయి తప్పా కొత్తగా తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కాంగ్రెసోళ్లు వచ్చి కరువు తీసుకొ చ్చారే తప్పా కొత్తగా ఏమీ చేయలేదన్నారు. వనపర్తిలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధి తప్పితే, మరొక అభి వృద్ధి పనిచేయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అసమర్థత పాలనను ప్రజలు కళ్లారా చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో వచ్చిన కష్టాలు పోవాలంటే నిజాయితీపరుడు, విద్యావం తుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపర్చి కారు గుర్తుకు ఓటే వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి, రవి, కౌన్సిలర్లు బండారు కృష్ణ, నాగన్నయాదవ్, నీలస్వామి, తిరుమల్, గిరి, డ్యానియల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రామస్వామి, ఇంతియాజ్, జోహేబ్, బాలరాజు, శ్రీను, రఘువర్ధన్‌రెడ్డి, నర్సింహ, రాము, కురుమూర్తి, అంజి, మల్లయ్య యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

గోపాల్‌పేట, ఏప్రిల్ 30 : నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని బుద్ధారం గ్రామంలో మంగళవారం బీఆర్ ఎస్ నాయకులు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, మరోసారి మాయమా టలు చెప్పి మోసం చేసేందుకు చూస్తుందని కాంగ్రెస్ నాయ కుల మాటలు నమ్మవద్దని కోరారు. కారు గుర్తుపై ఓటేసి ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజు, హనుమంతు, వెంకటయ్య, రవి, శేఖర్ పాల్గొన్నారు.



చందాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న గట్టుయాదవ్

బీఆర్ఎస్ సత్తా చాటాలి

పెబ్బేరు, ఏప్రిల్ 30: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు అన్నారు. మంగళవారం తిప్పాయిపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థి ప్రవీ ణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్, నాయకులు వెంకటేశ్, గోవిందునాయుడు, గోవిందు, యాదగిరి తదిత రులు పాల్గొన్నారు.

వనపర్తిలో ప్రచారం చేస్తున్న పట్టణాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

బుద్ధారంలో రైతులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తిప్పాయిపల్లిలో ప్రచారం చేస్తున్నబీఆ ర్ఎస్‌శ్రేణులు

అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలి

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, ఏప్రిల్ 30 : కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధి కారంలో ఉంటేనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం సాధ్య మవుతుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఆయన మంగళవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని నాగల్‌కడ్మూర్, కొంకనోనిపల్లి, పాంరెడ్డిపల్లి గ్రామాల్లో ఇంటింటి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌పార్టీకి మద్దతు పలకాలని, మహబూబ్‌న గర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌లో సామగ్రి చోరీ

పాన్‌గల్, ఏప్రిల్ 30: మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్ సామాగ్రిని చోరీ చేశారు. సబ్‌స్టేషన్ వెనుకభాగంలో నిల్వ ఉన్న వ్యవసాయానికి సంబంధించిన కండక్టర్ వైర్లు, మేల్, ఫిమేల్ గడ్డలు అపహరించుకుని పోయారు. సామగ్రి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని ఎస్సై వేణు తెలిపారు. విద్యుత్ సామాగ్రి చోరీకి గురైన ప్రాంతాల్లో క్లూస్ టీం నమూనాలను సేకరించింది. విద్యుత్ ఏఈ చందన్‌కుమార్‌రెడ్డి మంగళ వారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాగులో మెళకువలు పాటించాలి

అయిజ, ఏప్రిల్ 30: వేసవికాలం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూరగాయల పంటల సాగులో మెళకు వలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పట్టణంలోని రైతువేదికలో హాజరైన రైతులకు కూరగాయల సాగులో అనుసరించాల్సిన పద్ధతులు, పచ్చి రొట్ట పంటల సాగుపై అవగాహన కల్పించారు. కూరగాయల పంటలు సాగు చేస్తున్న రైతులు చీడపీడలు, అధిక ఉష్ణోగ్ర తతో పంటలకు వచ్చే నష్టాలు, సేంద్రియ వ్యవసాయం తది తర అంశాలపై వివరించారు. వేసవిలో భూములను దున్ని ఉంచడంతో ఎండలకు క్రిమికీటకాలు నశిస్తాయన్నారు. వానకాలంలో పంటలు సాగు చేసేందుకు అనువుగా భూము లను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావే శంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

కొత్తకోట,ఏప్రిల్ 30 : మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం మండలంలోని కనిమెట్ట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంతమానిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కొండారెడ్డి, ఆకుల శ్రీను, ప్రశాంత్, గాధం రాణి, పరమేశ్, రాంచంద్రయ్యయాదవ్, సురేశ్ యాదవ్, మన్యం కొండ, ప్రభాకర్‌రెడ్డి,కృపాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సోలీపూర్‌లో రావుల పూజలు

ఖిల్లాఘణపురం , ఏప్రిల్ 30 : మండలంలోని సోలీ పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దత్తాత్రేయ బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ నిర్మాణ దాత జోషి గోపాలశర్మ గారిని రావుల సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మశ్రీ, బాలీశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, పురేం దర్‌రెడ్డి, నందిమల్ల అశోక్, బాలయ్య, బాలస్వామి, అమ రేందర్ పాల్గొన్నారు.

నిర్వాహకులు,అర్చకులను సన్మానిస్తున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

శేషజీవితం ఆనందంగా గడపాలి

● వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి

కానిస్టేబుల్‌నుఅభి నందిస్తున్న ఎస్పీ, అదనపు ఎస్పీ

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30 : ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఎస్పీ రక్షితా మూర్తి అన్నారు. మంగళవారం పాన్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన 1989బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ వడ్ల పద్మనాభరెడ్డి 35 ఏండ్ల 3నెలల 27రోజులపాటు సేవలందించి ఉద్యోగ విర మణ పొందారని, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్ప దని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, వీరారెడ్డి, సీఐ నాగభూషణం, ఎస్సై శ్రీనివాస్, అప్పలనాయుడు, ఎస్సై వేణు తదితరులు ఉన్నారు.

వ్యక్తికి రిమాండ్

ధరూరు, ఏప్రిల్ 30 : బ్యాంకు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని రిమాం డ్‌కు తరలించినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని రేవులపల్లి గ్రామం లోని ఇండియన్ బ్యాంక్‌కు గ్రామానికి చెందిన డోలు సూరి అలియాస్ సురేంద్ర సోమవారం వెళ్లి పాస్‌బుక్ లేకుండా డబ్బులు ఇవ్వాలని, పాస్‌బుక్ తీసుకురావాలని క్యాషియర్ చెప్పగా వినకుండా దురుసుగా ప్రవర్తించి, అసిస్టెంట్ మేనే జర్ పార్వతమ్మతో గొడవ పెట్టుకొని ధూషించాడు. దీంతో పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అంగన్‌వాడీలో కోడిగుడ్ల ధ్వంసం

గట్టు, ఏప్రిల్ 30 : సంతబజారులోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలోకి పట్టపగలే గుర్తు తెలియని దుండగులు చొర బడి కోడిగుడ్లను ధ్వంసం చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. అంగన్‌వాడీ కార్యకర్త వెంకట్రావమ్మ కథనం ప్రకారం మధ్యాహ్నం వరకు విధులు నిర్వర్తించు కొని తాళాలు వేసి వెళ్లిపోయింది. కొద్దిసేపు తర్వాత అంగ న్‌వాడీ కేంద్రం వద్దకు రాగా తాళాలు పగులగొట్టడాన్ని ఆమె గుర్తించింది. వెంటనే లోపలకు వెళ్లిచూడగా కోడిగుడ్ల తోపాటు చిన్నారుల ఆటవస్తువులు, స్టేషనరి, కొళాయిని ధ్వంసం చేయడాన్ని గుర్తించింది. ఈ విషయంపై ఎస్సై వివ రణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

బావిలో పడి మహిళ మృతి

వనపర్తి, ఏప్రిల్ 30 : ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కదుకుంట్ల గ్రామంలో చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం కుమ్మరి దేవమ్మ(50) గ్రామంలో పొలం వద్ద బావిలో పడి మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉండగా గతంలోనే భర్త కృష్ణయ్య మృతిచెందాడు.

బాధిత కుటుంబాలకు అండ

● ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఏప్రిల్ 30 : విధుల్లో అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. జిల్లాలోని ఇటి క్యాల పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వరిస్తున్న అయ్యన్న గతేడాది డిసెంబర్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ క్రమంలో భద్రత ఎక్స్‌గ్రేషియా కింద రూ.8లక్షల చెక్కు మంజూరు కాగా మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో ఏవో సతీశ్ కుమార్, సూపరింటెండెంట్ నాగేంద్ర ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటెయ్యొద్దు

● పార్లమెంట్ బిజేపీ అభ్యర్థి భరత్



మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్

వడ్డేపల్లి, ఏప్రిల్ 30 : ఇరువై ఏండ్లుగా ఓడిపోతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి ఎలా ఓటేస్తారని బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ అన్నారు. శాంతినగర్‌లో మంగళ వారం నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓటు అడిగే అర్హతేలేదని, మహిళలు, వృద్ధులను బురిడీ కొట్టించిన కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దన్నారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీని చూడాలనే కాంక్ష ప్రజల్లో ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీను, మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.

మా భూమి మాకిప్పించండి

ఎర్రవల్లి చౌరస్తా ఏప్రిల్ 30: మా భూమి మాకిప్పిం చాలని ఎర్రవల్లి మడలలోని శానమూలుకు చెందిన రైతులు తాసీల్దార్ ధరణిషాకు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన రైతుల భూమి తమకు తెలియకుండానే అన్యాక్రాంతమైందని రైతులు అవేదన వ్యక్తం చేశారు. 80ఏండ్ల నుంచి 200సర్వేనెంబర్ భూమిలో తాము, తమ వారసులం శిస్తు ఉన్నారని, ఏపీలోని కర్నూల్‌కు చెందిన వెంటేశ్వర్‌రెడ్డి తమ 5.10గుంటల భూమిని అను మతి లేకుండా, పట్టాదారులకు నోటీసులివ్వకుండా ఖాతా మార్పు చేశారని, ఆన్‌లైన్‌లో చూసుకుంటే వారిపేరు చూపి స్తున్నారని పేర్కొన్నారు. దీంతో రైతులకు అన్యాయం జరి గిందని గ్రహించి తమ భూమిని తమకు ఇప్పించాలంటూ శానమూలుకు చెందిన 50మందికి పైగా రైతులు తాసీల్దా ర్‌కు వినతిలో పేర్కొన్నారు. ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ ధరణిషా రైతులకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

మహిళా ఉద్యోగినిపైకాంగ్రెస్ నేత వేధింపులు

● అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఠాణాలో ఫిర్యాదు

మల్దకల్, ఏప్రిల్ 30 : మహిళా ఉద్యోగినిని కాంగ్రెస్ నేత వేధింపులకు గురిచేస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితురాలి కథనం మేరకు.. మల్దకల్ ఎంపీ డీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచే స్తున్న మహిళతో విఠలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ షేక్షావలి సోమవారం అస భ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయం మంగళవారం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో సదరు మహిళ భర్త, బంధువులు విఠలాపురం గ్రామంలోని షేక్షా వలి ఇంటికి వెళ్లగా.. అతను లేకపోవడంతో వెనుదిరిగారు. మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని ఈ విషయంపై ఎంపీడీవో, ఎంపీవోకు ఫిర్యాదు చేశారు. అలాగే మల్దకల్ పోలీస్‌స్టేషన్‌లో సదరు మహిళ ఫిర్యాదు మేరకు షేక్షావ లిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సురేశ్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వారం రోజులుగా వాట్సాప్‌లో షేక్షావలి అసభ్యకరంగా మెసేజ్‌లు పెడుతున్నాడని, అసభ్య పదజాలంతో మానసి కంగా వేధిస్తున్నాడని సదరు మహిళ ఫిర్యాదు చేసింద న్నారు. సోమవారం కూడా ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించి వేధింపులకు గురిచేశాడని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, AYESHA BEGUM, W/o: MOHAMMED ABDUL SALEEM, R/o: 7-5-200/6, Near S.C Hostel, Laxmi Nagar Colony, Mahabub Nagar - 509001, Changed My Name as AYSHA BEGUM
NT-MBNR

★ I, MOHAMMED MUZHAR GHOURI, S/o: MOHD KHAJA GHOURI, Passport No: A 5763983, R/o: 3-2-17/2, Veerannapet, Mahabub Nagar -509001, Changed My Name as MD.MAZHAR GHOURI
NT-MBNR

★ I, MOHD SHAKIL AHMED, S/o: ABDUL RAHMAN, R/o: 4-4-18/2, Dhoolpet, Narayanpet - 509210, Changed My Name as SHAKEEL AHMED.
NT-MBNR

డాక్యుమెంట్ పోయినది

సి. బాలమణి భర్త సి. శేఖర్ గౌడ్, వృత్తి: గృహిణి, వయస్సు 45 సం॥లు, ఇం.నెం. 6-110/34, హ్యపి హోమ్స్ దగ్గర, శేషాద్రి నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, నా యొక్క ఒరిజినర్ లింక్ డాక్యుమెంట్ నంబర్ 365/1987, సర్వే నెం.90/అ, ప్లాటు నెం.05, 200 గజాల గల లింక్ డాక్యుమెంట్ తేది: 16-04-2024 నాడు మా ఇంటి నుండి హన్వాడ గ్రామానికి ఆటోలో వస్తుండగా పోయినది. ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
CELL: 98488 70010

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బాలికలదేపై చేయి

● 'పది' ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు ● వనపర్తిలో 86.93, గద్వాలలో 81.37శాతం ఉత్తీర్ణత

గద్వాలటౌన్, ఏప్రిల్ 30 : పదో తరగతి పరీక్షా ఫలితాలు మంగళవారం విడుదలు కాగా జిల్లా వ్యాప్తంగా బాలికలే పైచేయి సాధించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 7,175మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 5,839 మంది విద్యార్థులు పాసయ్యారు. అందులో బాలురు 3,512 మందికి గానూ 2,763మంది, బాలికలు 3,663మంది గానూ 3,076మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మండలాల వారీగా...

జిల్లాలో మండలాల వారీగా చూస్తే అలంపూర్‌లో 462మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 402మంది ఉత్తీ ర్ణులయ్యారు. అలాగే ధరూర్ మండలంలో 562మంది విద్యార్థులకు గానూ 404మంది పాసయ్యారు. గద్వాలలో 1,797కు గానూ 1454, గట్టులో 502గానూ 422 మంది, అయిజలో 1049కిగానూ 882మంది, ఇటిక్యాలలో 541కి గానూ 486మంది, కేటీదొడ్డిలో 391కి గాను 269మంది, మల్దకల్‌లో 466కిగాను 329మంది, మానవపాడులో213 కిగాను 180మంది, రాజోళిలో417కిగానూ 379మంది, ఉండవల్లిలో 417కి గానూ 379మంది, వడ్డేపల్లిలో 575కిగానూ 484మంది విద్యార్థులు పాసయ్యారు.

10/10సాధించిన ప్రభుత్వ పాఠశాలలు..

జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశా లలు ఉత్తమ ఫలితాల్లో సాధించడంలో పోటిపడ్డాయి. అందులో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు 10/10 సాధిం చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠ శాలలో ఒకరు, మల్దకల్ మండలం బిజ్వార ఎంజేపీటీబీసీ డబ్ల్యూఆర్ బాలికల పాఠశాలలో ఒకరు, కేటీదొడ్డి ఎంజేపీ టీబీసీ డబ్ల్యూఆర్ బాలురు నలుగురు, పుల్లూరు ఎంజేపీటీ బీసీడబ్ల్యూఆర్ బాలికల పాఠశాలలో ముగ్గురు 10/10జీ పీఏ సాధించారు.

వంద శాతం ఉత్తీర్ణత..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. వాటిలో కేటిదొడ్డిలోని కేజీబీవీ పాఠశాలలో 45మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45మంది పాస య్యారు. అలాగే ఎంజేపీటీబీసీ డబ్ల్యూఆర్